జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా ధ్యేయం

# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 282, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -12 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## లంపీ స్కిన్ వ్యాధికి టీకా.. ప్రపంచంలోనే తొలిసారిగా తయారైంది

లంపీ స్కిన్ వ్యాధికి టీకా





న్యూఢిల్లీ : లంపి వైరస్ ఇన్ఫెక్షన్ నుండి పశువులను రక్షించడానికి భారతదేశం ప్రపంచంలోనే మొట్టమొదటి దివా మార్కర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. దీనికి సంబంధించిన లైసెన్స్‌ను సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఇటీవల ఆమోదించింది. బయోవెట్ అని పిలువబడే ఈ వ్యాక్సిన్‌ను హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్ కంపెనీ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ మిగతా..2లో

## ఏపీ వాసులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు..

# త్వరలోనే ఆ రెండు పథకాలు

- నూతనంగా కొత్త ఫించన్ లను సైతం అందించనున్నట్లు మంత్రి ప్రకటించారు.
- ఏడాదికి మూడు సిలిండర్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది






ఇప్పటికే సూపర్ సిక్స్ అంటూ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఓ వైపు రాష్ట్రంలోని రహదారుల అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు కూడ చేయడంతో విద్యార్థి సంఘాలు ఆనందం వ్యక్తం చేశాయి. అంతేకాదు ఆఫీసుల చుట్టూ.. ప్రజలు కాళ్లరిగేలా తిరిగే సమస్యలకు చెక్ పెడుతూ.. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడ అమలు చేసింది.

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. త్వరలోనే మరో రెండు కొత్త నిర్ణయాలకు ప్రభుత్వం ముందడుగు వేయబోతున్నట్లు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. నూతన రేషన్ కార్డుల మంజూరు.. మిగతా..2లో

## గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం..

### 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదు: సీఎం చంద్రబాబు




- గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామంటూ చంద్రబాబు ట్వీట్
- గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలని తెచ్చిన 1/70 చట్టాన్ని మార్చబోమని వెల్లడి
- తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని గిరిజనులకు సీఎం సూచన

## ఆ బాలుడి ఫ్యామిలీకి అన్ని విధాలా అండగా ఉంటాం




శ్రీకాకుళం జిల్లా కాపుగోదాయవలసకు చెందిన పదేళ్ల బాలుడు అరుదైన వ్యాధితో బ్రెయిన్ డెడ్

అతని అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన పేరెంట్స్

రెండు కళ్లు, రెండు కిడ్నీలు, లివర్ ను సేకరించి అవసరం ఉన్న కొందరికి అమర్చిన డాక్టర్లు

ఈ ఘటనపై తాజాగా 'ఎక్స్' వేదికగా స్పందించిన సీఎం చంద్రబాబు

## హమాస్ కు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్




బందీలను వదిలిపెట్టేందుకు ట్రంప్ డెడ్ లైన్

శనివారం నాటికి అందరినీ వదిలిపెట్టాలని సూచన

డెడ్ లైన్ దాటితే నరకం చూపిస్తానని హెచ్చరిక

## మధ్యప్రదేశ్ లో రోడ్డు ప్రమాదం.. ఏడుగురు హైదరాబాదీల దుర్మరణం




కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం

నాచారం నుంచి మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లిన 12 మంది

మంగళవారం ఉదయం జబల్ పూర్ సమీపంలో లారీని ఢీ కొట్టిన మినీ బస్సు

## మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసుల మృతి... రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి




- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి
- అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
- జబల్పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసిన బండి సంజయ్

# ఇసుక మాఫియాపై ఉక్కుపాదం..

## హైడ్రాకు కొత్త బాధ్యతలు అప్పగింత- స్వయంగా రేవంత్ ఆకస్మిక తనిఖీలు

అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై ఈ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేది లేదు

- ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- ప్రాంతాల వారిగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరే వ్యవస్థను రూపొందించాలి
- ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపటాలి
- అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు
- బుక్ చేసిన 48 గంటల్లోగా ఇసుక వినియోగదారుడికి చేరేలా చర్యలు
- ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు.



హైదరాబాద్ : రాష్ట్రంలో ఇసుక ఉచిత సరఫరా, అక్రమ తరలింపు వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇసుక రీచ్‌ల వద్ద నిఘా ముమ్మరం చేయాలని నిర్ణయించింది. కార్యకలాపాలపై డేగకన్ను వేసింది. హైడ్రా కమిషనర్‌తో పాటు.. గనులు, ఖనిజాభివృద్ధి సంస్థ కార్యకలాపాలపై రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డి, మిగతా..2లో

## రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా!: మంద కృష్ణ మాదిగ




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంద కృష్ణ మాదిగ భేటీ

రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తానని సీఎం చెప్పారన్న మంద కృష్ణ

ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోందని వ్యాఖ్య

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ.. కాంగ్రెస్‌తో పొత్తుకు మమత ససేమిరా




హర్యానాలో కాంగ్రెస్‌ను, ఢిల్లీలో 'ఆప్'ను కాంగ్రెస్ ఓడించిందన్న మమతా బెనర్జీ

వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తామన్న సీఎం

వరుసగా నాలుగోసారి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా

## అలా చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు... అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచన!




- ప్రజల బాధలు, సమస్యలను అధికారులు ఓపికతో వినాలన్న చంద్రబాబు
- కొందరు అధికారుల దురుసు ప్రవర్తన కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్న సీఎం
- ఇలా చేయడం వల్ల మంచి చేసినా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని వ్యాఖ్య

అమరావతి : ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి సమస్యలు, బాధలను ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఓపికతో వినాలని, వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మిగతా..2లో

## సవాళ్లు విసురుతున్నారు సరే..

# మీ హయాంలో ఒక్కసారైనా స్పందించారా కేటీఆర్?

### రైతుభరోసా డబ్బులు టకాటకా పడతాయని సీఎం చెప్పారని.. మరి ఆ డబ్బులు వచ్చాయా?

నారాయణపేట జిల్లా కోస్గిలో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు నిరసన దీక్షలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ..

ఆయన పదవికి రాజీనామా చేయాలని సవాళ్లు విసరటం కనిపిస్తుంది

తమ పార్టీ తరపున మరో రూ.5 లక్షలు కలిపి రేవంత్ కు ఇస్తామన్న కేటీఆర్..

'కల్వకుర్తి సమీపాన వెల్దండలో సొంత భూముల్లో ఆయనఫార్మా కంపెనీని ఏర్పాటు చేయాలి'



హైదరాబాద్ : అధికారంలో ఉన్న వేళ.. ఎవరేమన్నా పట్టించుకోకుండా ఉండటం.. ఏ విమర్శకు స్పందించకుండా ఉండటం కొందరు నేతలు చేస్తారు. తమ చేతి నుంచి అధికారం చేజారినంతనే ప్రతి విషయంలోనూ తప్పుల్ని.. లోపాల్ని ఎత్తి చూపుతుంటారు. తరచూ సవాళ్లను విసురుతూ ఉంటారు. ఇదంతా చదువుతున్నంతనే తెలంగాణరాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ చప్పున గుర్తుకు వస్తారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 12 - ఫిబ్రవరి - 2025

## లంపీ స్కిన్ వ్యాధికి టీకా.. ప్రపంచంలోనే తొలిసారిగా తయారైంది

మొదటి పేజి తరువాయి

రీసెర్చ్ సహకారంతో అభివృద్ధి చేసింది. పాడి పశువులకు వచ్చే లంపీ స్కిన్ వ్యాధి నుంచి రక్షించడానికి ఈ టీకా ఇస్తారు. ఎల్ఎస్‌డీ వ్యాధితో గత రెండు సంవత్సరాల్లో సుమారు 2 లక్షల పశువులు మృతి చెందాయి. దీంతో భారత్ బయెటెక్ సంస్థ ఈ టీకాను కనిపెట్టింది. 'బయోలంపివ్యాక్సిన్' అనే ఈ టీకా మన దేశంలోనే మొదటిది. ఈ లంపీ చర్మ వ్యాధి పోక్స్విరిడే కుటుంబానికి చెందిన వైరస్ వల్ల పశువులకు సంక్రమించే అంటు వ్యాధి. దీనిని నీత్లింగ్ వైరస్ అని కూడా అంటారు. దీనివల్ల చర్మంపై ఒక ముద్ద ఏర్పడుతుంది. ఈ వైరస్ బారిన పడ్డ పశువులు జ్వరం, శోషరస గ్రంథులు వాపు, పాల ఉత్పత్తి తగ్గడం, కదలడంలో ఇబ్బందితో బాధపడుతుంటాయి. ఈ వైరస్ దోమలు, కీటకాలు, ఇతర కుట్టే కీటకాల ద్వారా వ్యాపిస్తుంది. బయోవెట్ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ ఎల్లా మాట్లాడుతూ, మూడు నెలల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పశువులకు సంవత్సరానికి ఒకసారి ఈ వ్యాక్సిన్ వేయాలని చెప్పారు. ఇది మనదేశంలో పశుసంపద అభివృద్ధి, ఆరోగ్యానికి సంబంధించి ముఖ్యమైన ముందడుగని పేర్కొన్నారు. ఇకపై ఈ టీకా కోసం దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ టీకాను పాడి పశువులకు వేయిస్తే, ఎల్ఎస్‌డీ వ్యాధి తీవ్రత తగ్గుముఖం పట్టి, పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుందని బయోవెట్ వర్గాలు వివరించాయి.

## ఆ బాలుడి ఫ్యామిలీకి అన్ని విధాలా అండగా ఉంటాం

అమరావతి : ఏపీలోని శ్రీకాకుళం జిల్లా కాపు గోదాయవలసకు చెందిన 10 ఏళ్ల బాలుడు యువంత్ కు అరుదైన వ్యాధి (గిలియన్ బ్యారీ సిండ్రోమ్) కారణంగా బ్రెయిన్ డెడ్ అయింది. దాంతో బాలుడి తల్లిదండ్రులు అతని అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. దాంతో యువంత్ రెండు కళ్లు, రెండు కిడ్నీలు, లివర్ ను సేకరించిన డాక్టర్లు.. అవసరం ఉన్న కొందరికి వాటిని అమర్చారు. ఈ విధంగా మరణిస్తూ మరికొందరికి జీవితాన్ని ప్రసాదించిన యువంత్ మరణంపై తాజాగా ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బాలుడి ఫ్యామిలీకి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. యువంత్ ఫొటోను షేర్ చేసిన చంద్రబాబు... ఆరో తరగతి చదువుతున్న పదేళ్ల యువంత్ అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు పుట్టినరోజే బ్రెయిన్ డెడ్‌కు గురైతే ఆ బాధ వర్ణనాతీతమని అన్నారు. అయినా పుట్టెడు దు:ఖంలో ఉండి కూడా కొడుకు అవయవదానానికి అంగీకరించిన ఆ తల్లిదండ్రుల సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం, మనోనిబ్బరం ఆదర్శనీయమని ప్రశంసించారు. ఆ ఫ్యామిలీకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. ప్రభుత్వం వారిని అన్ని విధాలా ఆదుకుంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## హమాస్ కు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

న్యూఢిల్లీ : గాజా స్ట్రిప్ లోని హమాస్ మిలిటెంట్లకు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బందీలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఇందుకోసం శనివారం వరకు డెడ్ లైన్ విధించారు. ఆలోగా బందీలందరినీ విడిచిపెట్టకుంటే నరకం చూపిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ఓవెల్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు. రెండేళ్లుగా జరుగుతున్న హమాస్- ఇజ్రాయెల్ యుద్ధానికి ఇటీవల తాత్కాలికంగా విరామం పలికిన విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం మేరకు గాజాలో తాత్కాలికంగా శాంతి నెలకొంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల నేపథ్యంలో ఇల్లూవాకిలీ వదిలిపెట్టి వెళ్లిన పాలస్తీనియన్లు తిరిగి గాజాకు చేరు కుంటున్నారు. నిత్యావసర సరుకులతో వాహనాలు గాజా స్ట్రిప్ లోకి ప్రవేశిస్తున్నాయి. పరిస్థితి కుదుట పడుతుందనే సమయంలో హమాస్ మిలిటెంట్లు సంచలన ఆరోపణలు చేశారు. ఇజ్రాయెల్ కాల్పుల విమరణ ఒప్పందానికి తూట్లు పొడుస్తోందని, తమపై దాడులు చేస్తోందని ఆరోపించారు. ఇలాగైతే బందీల విడుదల మరింత ఆలస్యం అవుతుందని అల్టిమేటం జారీ చేశారు. హమాస్ బెదిరింపులపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ తాజాగా స్పందించారు. తన ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ హమాస్ మిలిటెంట్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. బందీల విడుదల ఇప్పటికే ఆలస్యమైందని, శనివారంలోగా అందరినీ విడిచిపెట్టకపోతే హమాస్ మిలిటెంట్లకు నరకం చూపిస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. డెడ్ లైన్ దాటితే కాల్పుల విరమణ ఒప్పందం రద్దుకు పిలుపునిస్తానని, ఈ విషయంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడతానని ట్రంప్ చెప్పారు.


## మధ్యప్రదేశ్ లో రోడ్డు ప్రమాదం.. ఏడుగురు హైదరాబాదీల దుర్మరణం

ఢిల్లీ : హైదరాబాద్ లోని నాచారంలో విషాదం నెలకొంది. నాచారం నుంచి మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లిన 12 మంది యాత్రికులు తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సు ఓ లారీని ఢీ కొట్టింది. దీంతో బస్సులోని 12 మందిలో ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారు. మిగతా వారు బస్సులోనే చిక్కుకున్నారు. మంగళవారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో సిమెంట్ లోడ్‌తో ఓ లారీ రాంగ్ రూట్ లో హైవేపైకి వచ్చింది. దీంతో వేగంగా వస్తున్న యాత్రికుల మినీ బస్సు సిమెంట్ లారీని ఢీ కొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థానికుల సమాచారంతో ప్రమాద స్థలికి చేరుకున్న జబల్ పూర్ పోలీసులు.. క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రమాదానికి గురైన మినీ బస్సు (ఏపీ 29 డబ్ల్యూ1525) ఏపీలో రిజిస్ట్రేషన్ కావడంతో ప్రయాణికులు ఆంధ్రప్రదేశ్ వాసులని తొలుత భావించారు. అయితే, ప్రమాద స్థలంలో దొరికిన ఆధారాలను పరిశీలించగా.. చనిపోయిన వారంతా హైదరాబాద్ లోని నాచారం వాసులని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం.. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదు: సీఎం చంద్రబాబు

అమరావతి : గిరిజన హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం తమకు లేదని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని ఆయన పేర్కొన్నారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయిందని ఆయన అన్నారు. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని సీఎం స్పష్టం చేశారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజనులను కోరారు. సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజనుల అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా!: మంద కృష్ణ మాదిగ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా తానూ అండగా ఉంటానన్నారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి భాగస్వామ్యమయ్యారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక సిఫార్సులపై, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల అంశంపై చర్చించారు. అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా తమ పోరాటం కొనసాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలకు న్యాయం చేసేలా జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం చేయకుండా ఆమోదించారని ఆయన అన్నారు. రిజర్వేషన్ శాతం విషయంలో మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కులాల చేర్పులు, మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందించినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. తాము మొదటి నుండి ఏబీసీడీ వర్గీకరణ కోసమే పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణను 4 గ్రూపులుగా చేయాలని కోరినట్లు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీ గ్రూపులో ఉన్న వర్గాన్ని మొదటి గ్రూపులో చేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణలోని లోటుపాట్లను ముఖ్యమంత్రి సరిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీ వాసులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు.. త్వరలోనే ఆ రెండు పథకాలు

మొదటి పేజి తరువాయి



అలానే నూతనంగా కొత్త ఫించన్ లను సైతం అందిచనున్నట్టు మంత్రి ప్రకటించారు. వీటి గురించి పూర్తి సమాచారం మీకోసం ప్రత్యేకంగా... ప్రభుత్వ పథకాలను పొందేందుకు ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ముఖ్యం. అందుకే రేషన్ కార్డుకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కూడ నూతన రేషన్ కార్డులను మంజూరు చేసింది. అదే తరహాలో ఏపీ ప్రభుత్వం కూడ అతి త్వరలో నూతన రేషన్ కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలుస్తోంది. అర్హత ఉండి కూడ రేషన్ కార్డు లేని వారి జాబితాను సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారట. ప్రస్తుతం ఈ పనిలోనే అధికారులు కూడా ఉన్నట్టు సమాచారం అందుతోంది. దీంతో త్వరలోనే నూతన రేషన్ కార్డులను మంజూరు చేసి, అర్హులకు మేలు చేకూర్చాలని ప్రభుత్వం భావిస్తోందట. అలానే నూతన పింఛన్ లను కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే పింఛన్ పొందుతున్న అనర్హులను గుర్తించేందుకు అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. దాంతో త్వరలోనే నూతన రేషన్ కార్డులతో పాటు నూతన పింఛన్ లను కూడ అందించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోందని భావిస్తున్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ అంటూ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఓ వైపు రాష్ట్రంలోని రహదారుల అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు కూడ చేయడంతో విద్యార్థి సంఘాలు ఆనందం వ్యక్తం చేశాయి. అంతేకాదు ఆఫీసుల చుట్టూ.. ప్రజలు కాళ్లరిగేలా తిరిగే సమస్యలకు చెక్ పెడుతూ.. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడ అమలు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, పింఛన్ నగదును పెంచి లబ్దిదారులకు పంపిణీ చేస్తోంది. అలానే దీపం 2.ఓ పథకాన్ని అమలుతో ఏడాదికి మూడు సిలిండర్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ క్రమం లోనే మరో రెండు కొత్త నిర్ణయాలను తీసుకురానుండం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి నూతన ఫించన్లు, నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు.

## ఇసుక మాఫియాపై ఉక్కుపాదం..

మొదటి పేజి తరువాయి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. పలు కీలక నిర్ణయాలు.. ఈ సమీక్ష సందర్భంగా రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించారు. ' ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా.. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని, ఈ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. స్వయంగా ఆకస్మిక తనిఖీలు..అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా ఇసుక సరఫరా జరగాల్సిన అవసరం ఉందని, విధి నిర్వహణలో శాశ్వత ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగులకు ఆ బాధ్యతలను అప్పగించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తక్షణ చర్యలను తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇసుక బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ఇందులో భాగంగా జిల్లాల వారిగా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్‌లకు ఆ బాధ్యతలను అప్పగించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా.. అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి రీచ్ వద్ద కూడా 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేయాలని అన్నారు. బుక్ చేసిన 48 గంటల్లోగా.. బుక్ చేసిన 48 గంటల్లోగా ఇసుక వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రేవంత్ పేర్కొన్నారు. ప్రాంతాల వారిగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరే వ్యవస్థను రూపొందించాలని అన్నారు. సమస్య తలెత్తినప్పుడు వెంటనే పరిష్కారించేలా ఈ వ్యవస్థ ఉండాలని సూచించారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారాయన. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులు.. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు అజరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని చెప్పారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులు చేయాలని, ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళలను సవరించాలని అన్నారు.

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ.. కాంగ్రెస్‌తో పొత్తుకు మమత ససేమిరా

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, ముఖ్యమంత్రి మమత బెనర్జీ స్పష్టం చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మమత మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి కాంగ్రెస్ సాయం చేయలేదని, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 'ఆప్' సాయం చేయలేదని మమత తెలిపారు. కాబట్టి రెండు చోట్ల బీజేపీ విజయం సాధించినట్టు మమత చెప్పారు. అందరూ కలిసికట్టుగా ఉండాలని, కానీ, బెంగాల్‌లో కాంగ్రెస్ చేసింది శూన్యమని పేర్కొన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, అదే సరిపోతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం సీట్లలో మూడింట రెండొంతులు గెలిచి వరుసగా నాలుగోసారి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని మమత ధీమా వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. భావసారూప్యత ఉన్న పార్టీలు ప్రతిపక్ష పార్టీల ఓట్లు చీలిపోకుండా చూసుకోవాలని పార్టీ ఎమ్మెల్యేలకు మమత ఉద్బోధించారు. లేదంటే బీజేపీని జాతీయ స్థాయిలో కట్టడి చేయడం ఇండియా కూటమికి కష్టమవుతుందని పేర్కొన్నారు. ఓటరు లిస్టులో విదేశీయుల పేర్లు చేర్చేందుకు బీజేపీ ప్రయత్నించే అవకాశం ఉందని, ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అలా చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు... అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచన!

మొదటి పేజి తరువాయి



సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో దురుసుగా ప్రవర్తించే తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. సచివాలయంలో ప్రజా వ్యవహారాలపై సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారులతో కొంతమంది అధికారులు దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటివి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలా చేయడం వల్ల మంచి చేసినా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మనందరం ప్రజలకు జవాబుదారీ అనే విషయాన్ని తప్పకుండా గుర్తు పెట్టుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. మన వద్దకు వచ్చే ప్రజల బాధలు, సమస్యలను ఓపికతో వినడం ప్రధానం అని పేర్కొన్నారు. అధికారుల పనితీరును అంచనా వేయడంలో వారి ప్రవర్తన చాలా కీలకమని, దీన్ని గుర్తుపెట్టుకుని అందరూ పని చేయాలని తెలిపారు. ఇక రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజలు ఏ మేరకు సంతృప్తిగా ఉన్నారనే అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఒక వినూత్న పద్దతిని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తద్వారా ఏ విభాగం ఏ విధంగా పని చేస్తుంది... అధికారులు పనితీరు ఏంటి... లోపాలు ఎక్కడ ఉన్నాయి... అనే విషయాలపై ఒక అంచనా వస్తుందన్నారు.

## మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసుల మృతి... రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి



హైదరాబాద్ : మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది హైదరా బాద్ వాసులు మృతి చెందడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంటనే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

### జబల్‌పూర్ కలెక్టర్‌కు బండి సంజయ్ ఫోన్

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జబల్‌పూర్ కలెక్టర్‌కు ఫోన్ చేశారు. మృతులంతా హైదరాబాద్‌లోని నాచారంకు చెందిన వారని తెలియడంతో ఆయన జబల్‌పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు అన్ని విధాలుగా సహాయం చేయాలని కోరారు. మృతదేహాలకు వెంటనే పంచనామా చేసి, త్వరగా స్వస్థలాలకు త్వరగా పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వారు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఒక లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతులంతా హైదరాబాద్‌లోని నాచారం ప్రాంతానికి చెందిన వారిని అధికారులు తెలిపారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో ఈరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో రావడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. బస్సులో ఉన్న మిగతా వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సిహోరా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన మినీ బస్సు రిజిస్ట్రేషన్ 'ఏపీ' అని ఉండటంతో తొలుత వీరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని భావించారు. అయితే, మృతదేహాల వద్ద లభ్యమైన ఆధారాల ద్వారా మృతులను తెలంగాణలోని నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## సవాళ్లు విసురుతున్నారు సరే.. మీ హయాంలో ఒక్కసారైనా స్పందించారా కేటీఆర్?

మొదటి పేజి తరువాయి




తాము అధికారంలో ఉన్న పదేళ్లలో తమపై వచ్చే విమర్శలకు.. ఆరోపణలకు.. సవాళ్లకు స్పందించిందే కనిపించదు. అలాంటి కేటీఆర్ ఇప్పుడు పెద్ద మాటలు మాట్లాడటం కనిపిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ పై నిత్యం ఏదో ఒక ఇష్యూలో విమర్శలు చేయటం.. తరచూ ఆయన పదవికి రాజీనామా చేయాలని సవాళ్లు విసరటం కనిపిస్తుంది. సవాళ్లు విసరటం తప్పు కాదు. అలాంటి సందర్భాల్లో పస ఉండాలే కానీ విన్నవారికి నస మాదిరి కనిపించకూడదు. కేటీఆర్ చేసే వ్యాఖ్యలు వింటే ఆయన ఆత్రుత ఇట్టే అర్థమవుతూ ఉంటుంది. అదే పెద్ద లోపంగా చెప్పాలి. నారాయణపేట జిల్లా కోస్గిలో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు నిరసన దీక్షలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పథకాల్ని అమలు చేశానని రేవంత్ చెబుతుంటారని.. వాటిపై నమ్మకముంటే కొడంగల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. ఎన్నికలకు రావాలన్నారు. పట్నం నరేందర్ రెడ్డికి 50వేల మెజార్టీ వస్తుందని.. ఒక్క ఓటు తక్కువ వచ్చినా తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇలాంటి సవాళ్లు కేటీఆర్ కు మామూలే.కాకుంటే.. తమ పదేళ్ల పాలనలో ఒక్కసారైనా ఇదే తరహా సవాళ్ల వరకు కాకున్నా.. కనీసం బహిరంగ చర్చకు రావాలన్న సవాల్ కు స్పందించి ఉన్నా బాగుండేది. గురి అదేమీ లేకుండా.. ఈ రోజున ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోసేందుకు చూపిస్తున్న ఉత్సాహం అత్యుత్సాహంగా కనిపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రైతుభరోసా డబ్బులు టకాటకా పడతాయని సీఎం చెప్పారని.. మరి ఆ డబ్బులు వచ్చాయా? అని ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని జైలుకు వెళ్లి పరామర్శించినప్పుడు.. తాను ఎన్ని రోజులైనా జైల్లోనే ఉంటానని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. నరేందర్ రెడ్డి రైతుల కోసం జైలుకు వెళ్లారని.. రేవంత్ రెడ్డిలా రూ.50 లక్షలతో దొరికిపోయి కాదన్నారు. లగచర్లలో ఎకరాకు రూ.20 లక్షలు పరిహారం ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. తమ పార్టీ తరపున మరో రూ.5 లక్షలు కలిపి రేవంత్ కు ఇస్తామన్న కేటీఆర్.. "కల్వకుర్తి సమీపాన వెల్దండలో సొంత భూముల్లో ఆయనఫార్మా కంపెనీని ఏర్పాటు చేయాలి' అని పేర్కొన్నారు. ఇలాంటి మాటల దగ్గరే కేటీఆర్ర దొరికిపోతుంటారు. తమ ప్రభుత్వంలోనూ భూసేకరణ ఇష్యూ రచ్చ అయ్యింది. అప్పట్లో అలాంటి విమర్శలకు స్పందించి.. తన తండ్రికి ఉన్న విశాలమైన ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసి ఉంటే బాగుంటుంది కదా? అన్న ప్రశ్న తలెత్తేలా కేటీఆర్ మాటలు ఉండకూడదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

బుధవారం - 12- ఫిబ్రవరి-2025

# రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో గుండెపోటుకు అందుబాటులో చికిత్స



రేపల్లె (జనం రిపోర్టర్ ): : రేపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గుండెపోటుకు చికిత్స అందుబాటులో ఉందని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.సుధాకరం ఒక ప్రకటనలో తెలిపారు. ఛాతి నొప్పి వచ్చినప్పుడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఈసీజీ తీసి గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గుండె వైద్యుల సూచనల మేరకు అవసరం అయిన వారికి రక్తనాళంలో గడ్డకట్టిన రక్తమును కరిగించేటందుకు మొదటి గంట లోనే 45వేల రూపాయలు విలువగల టెనెక్టెప్లస్ ఇంజక్షన్ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అనంతరం గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి హాస్పిటల్లో గుండె విభాగానికి ప్రత్యేకమైన అంబులెన్స్ లో తరలించడం జరుగుతుందన్నారు. ఈ సదుపాయాన్ని రేపల్లె పరిసర ప్రాంతాల ప్రజల అందరికీ తెలియజేస్తున్నామని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు గుండెపోటు లక్షణాలు వివరించారు. ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, ఆకస్మిక గుండె దడ స్పృహ కోల్పోవడం వంటి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు.

## : కొండమీదరాయుడి ఉత్సవాలకు డ్రోన్లతో నిఘా

**– సీఐ కరుణాకరన్**



శింగనమల /బుక్కరాయసముద్రం / ఫిబ్రవరి 11( జనం రిపోర్టర్) బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జరుగుతున్న కొండమీద రాయుడి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 12వ తారీకున జరగబోయే రథోత్సవానికి గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్టు సిఐ కరుణాకర్ తెలిపారు. ఈ రథోత్సవానికి భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. భారీ వాహనాలు దారి మళ్లిస్తామని, బ్రహ్మోత్సవాలలో100 మందికి పైగా పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునే విధంగా చర్యలు ఉంటాయాన్నారు.

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను పరామర్శించిన జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ,లి ఎమ్మెల్యే కాలే యాదయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హనుమంతరావు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మొయినాబాద్ ఫిబ్రవరి 11 (జనం రిపోర్టర్)చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండల కేంద్రంలోని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు సౌందర్య రాజన్ ను కలిసి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసిన ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు మహేందర్ రెడ్డి దాడి ఘటనను అడిగి




తెలుసుకున్న నేతలు. చిలుకూరు బాలాజీ టెంపుల్ కు తెలంగాణ ప్రభుత్వం ద్వారా అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణి కి కృతజ్ఞతలు





శింగనమల(జనం రిపోర్టర్ ):శింగనమల నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి శింగనమల నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా శింగనమల గ్రామస్తులు సంతోషాన్ని తెలియజేశారు. ముఖ్యంగా శింగనమల మండల కేంద్రానికి సిక్స్ వే నుంచి రహదారి బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో అక్కడ హైవే రోడ్డు కాంట్రాక్టర్లతో చర్చించడంతో పాటు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారిని తీసుకువెళ్లి రోడ్డు వద్ద సమస్యను చూపించడం జరిగింది.అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హైవే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.అలాగే అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ద్వారా ఢిల్లీలోని హైవే రహదారుల కమిషనర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. దీంతోపాటు శింగనమల మండల కేంద్రంలో గ్రీవెన్స్ నిర్వహించి మండల రైతులు,ప్రజల సమస్యల పరిష్కారం చూపించడం జరిగింది.అదేవిధంగా బుక్కరాయసముద్రం మండలంలోని సమస్యలు పరిష్కారానికి నిన్నటి రోజున గ్రీవెన్స్ నిర్వహించడం సంతోషకరమని శింగనమల నియోజకవర్గం ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# రైతు సోదరులందరికీ విజ్ఞప్తి :

## రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు

నార్పల,(జనం రిపోర్టర్ ): సంఖ్య రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు: రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.


**భూ ఆధారిత పథకాలైన**

1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,7.సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయం...... తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది. సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది. నమోదు విధానం:

**రైతులు వారి**

1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది కేంద్రం. : 9014904603

## ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో భాగంగా నిర్మిస్తున్న నమూనా ఇల్లు (మోడల్ హౌజ్) కు వికారాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): వికారాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఓకే అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వివిధ శాఖల అధికారులుగృహ నిర్మాణ శాఖ అధికారులు, నాయకులు, ప్రజలు.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇంటి మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఇందిరమ్మ ఇల్లు 400 ఎస్ ఎఫ్ టి తో రూ. 5 లక్షలతో నిర్మాణం జరుగుతుంది. లబ్ధిదారులకు మొత్తం 5 విడతలలో బిల్లులు చెల్లింపు చేస్తారు.స్వంత స్థలం ఉండి ఇళ్ళు లేని నిరు పేదలకు మొదటి విడతలో మంజూరు చేస్తాం.మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి పరిపాలనలో లాగా అర్హులైన అందరికీ ఇళ్ళు వస్తాయి.అయిదేళ్ళలో నియోజకవర్గంలో స్వంత ఇల్లు లేని పేదలందరికి ఇళ్ళు మంజూరు చేస్తాను.పేదల స్వంత ఇంటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇంటి పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు.

## కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి..!!

**ప్రభుత్వ ఉద్యోగులు తప్ప.కూలీలతో పాటు అందరు అర్హులే..!!**

**తెల్ల రేషన్ కార్డు తప్పని సరి.ఏడాదికి రూ 22 మాత్రమే..!!**

**5 సంవత్సరాలు ఒకేసారి చెల్లించాలి, కేవలం 110/-రూ. మాత్రమే..!!**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారందరూ ప్రతి ఒక్కరు చేసుకోని 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులుప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన ఇందులో చేరవచ్చు.రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలి. బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి. ప్రయోజనాలు పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/-రులు ఇన్సూరెన్స్ అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ.6,00000/-ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ., ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/- రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉంది. 1 సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్దిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు, అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ. చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు. అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ.. అన్నమాటవెంటనే మీరు, మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువు అందరిని చేర్పించండి.ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి.కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని (లేబర్ ఆఫీసర్) ఎంపీడీవో / ఎమ్మార్వో కార్యాలయాల అధికారులను సంప్రదించండి.చివరగా ఒక్క మాటఈ పథకంలోకి చాలా మంది..... కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు.అది కానే కాదు. తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే...మీ అందరికీ విన్నపము జోక్స్, కార్టూన్లు పంపే బదులు ఈ సమాచారం పంపితే జనం అందరూ తెలుసుకుంటారు. ఎందుకంటే చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. 60 నుండి 60 స0 లోపు చనిపోతున్నారు.

## వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా మహిపాల్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షులుగా పడిగళ్ల అశోక్ మెతుకు ఆనంద్..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని టిఆర్ఎస్ భవన్ (జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం)లో నిర్వహించిన వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల అంతర్గత సమావేశానికి హాజరైన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్సమావేశంలో భాగంగా వికారాబాద్ మండల గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు మహిపాల్ రెడ్డి ని వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా మరియు పడిగళ్ల అశోక్ని వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షునిగా నియమించారు.ఈ కార్యక్రమంలో మాజీ టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి చైర్మన్ నాగేందర్ గౌడ్, మాజీ బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మాజీ ఎంపీపీ చంద్రకళ




కమాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ల సంగం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది..!!

**రెప్పపాటు కూడా అంతరాయం ఏర్పడవద్దు**

**1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి..!!**

**ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు**

**విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనం రిపోర్టర్) తెలంగాణ రాష్ట్రంలోరానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో



పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు.బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మల్లంపూడి శివకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజన సదుపాయం కల్పించిన శివ కృష్ణ చౌదరి

నార్పల(జనం రిపోర్టర్ ):, 11-02-2025 నార్పల ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణీ స్త్రీలకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివక్రిష్ణచౌదరి ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, సూరి,నగేష్,ముత్తు ,నాగరాజు పాల్గొనడం జరిగింది.

## రేపు జిల్లాకు డాక్టర్ శైలు రాక



సింగనమల(జనం రిపోర్టర్ ):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పిసితరలిరానున్నారు.సాదారణంగాసి మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ రేపు రానున్నారు. ఇటీవలెనె వైస్సార్సీపీ లో చేరిన శైలు రేపు మొదటిసారి జిల్లాకు రానున్నారు. రేపు ఉదయం అధికారికంగా ఇక్కడి వైసీపీ కార్యాలయానికి వెళ్లనున్నారు.శైలజనాథ్ రాక సందర్భంగా ఉమ్మడి జిల్లా నలుమూలలనుండి ఆయన అభిమానులు, ముక్యంగా శింగనమల నియోజగవర్గ వ్యాపితంగా భారీగా తరలిరానున్నారు.సాదారణంగా ఏ అవాకాశం వచ్చినా అధికారపార్టీల్లో చేరే నాయకులున్న నేటి తరుణంలో శైలు ప్రధాన ప్రతిపక్ష వైసీపీలో చేరి రాష్ట్ర వ్యాపితంగా సంచలనం సృష్టించింది.. రాష్ట్రం లో అధికార ఎన్డీయే ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వైసిపి అధినేత జగన్ ఇచ్చే ప్రతిపోరాటాన్ని గ్రామస్తాయినుండి బలోపేతం చేస్తామని ఆయన ఇప్పటికే ప్రకటించారు. ఈనెపత్యంలో రేపు జిల్లాకు వస్తుండటం చర్చినీయాంశమైంది.

## : సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):: -బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన 6 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు.ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ:- గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది.సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా...పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోంది. ఇది పేదల ప్రభుత్వం..వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు

# యాంటీ ర్యాగింగ్ పై ఫుడ్ సైన్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు

**సీనియర్స్ జూనియర్స్ స్నేహపూరితమైన వాతావరణాన్ని కలిగివుండాలి.**

**బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ర్యాగింగ్ తో జీవితాలను నాశనం చేసుకోవద్దు. పట్టణ ఎస్సై విజయ్ కుమార్**



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో పట్టణ సీఐ రాంబాబు, ఎస్సై విజయ్ కుమార్ ఆచార్య ఎన్.జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ అఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బాపట్ల కళాశాలలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ.....విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. ప్రతి ఒక్కరు ర్యాగింగ్ కు దూరంగా ఉండి అందరు స్నేహపూరితమైన వాతావరణాన్ని కలిగి ఉండాలని అన్నారు. ర్యాగింగ్ కారణంగా కొంత మంది విద్యార్థులు కాలేజీలకు దూరం అవుతున్నారని అన్నారు. ర్యాగింగ్ వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ర్యాగింగ్ ను అరికట్టేందుకు పోలీసు శాఖ వైపు నుంచి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ర్యాగింగ్ ట్రాప్‌లో ఎవరూ పడవద్దని హెచ్చరించారు. ర్యాగింగ్ పెద్ద సమస్యగా మారిందని, ర్యాగింగ్ కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశయాలను మీరు నెరవేర్చే దిశగా ఉండాలని అన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకుని నడపాలని సూచించారు. బాపట్ల పట్టణ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ....యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని తెలిపారు. ర్యాగింగ్ కు పాల్పడి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించవలసిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అసోసియేట్ డీన్ యమ్ సర్ధార్ బేగ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణ కుమారి, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# శబ్దకాలుష్యం నుండి ప్రజలను కాపాడండి విన్నకోట సత్యప్రసాద్,



-బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):రాత్రి సమయాలలో శబ్ద కాలుష్య బారి నుండి పట్టణ ప్రజలను కాపాడవలసిందిగా బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్,. ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్ దూడి కి విన్నవించారు. రాత్రి పది గంటల తర్వాత, ఉదయం 6 గంటల లోపు ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతి మంజూరు చేయకుండా ఉండాలని వారు ఎస్పీకి అందించిన వినతి పత్రంలో కోరారు. ఈ సమయంలో విపరీతమైన శబ్దకాలుష్యం వల్ల నిద్రకు దూరమై, ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రార్థన స్థలాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై నిషేధం విధిస్తూ గత నెలలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును వారు ఉటంకించారు. లౌడ్ స్పీకర్ల వినియోగం 'తప్పనిసరి మత ఆచారమేమీ' కాదని కోర్టు స్పష్టం చేసినట్లు తెలిపారు. శబ్ద విస్తరణకు ఉపయోగించే ధ్వని పరికరాలపై ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. కనుక బాపట్ల జిల్లాలో కూడ ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్దకాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు. జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందించిన వారిలో ఫోరమ్ సభ్యులు గూడంశెట్టి వెంకటేశ్వర్లు కూడ ఉన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకట తన్మయ్ పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం అనే కార్యక్రమంలో భాగంగా ఫుడ్ కలెక్షన్ మరియు వివాహాది శుభకార్యాలయాలలో కొందరు నిరుపేదలకు అయినా భోజనం అంది వాళ్ళను పిలుపుమేరకు ఈరోజు ఒంగోలు జిల్లా యరజర్ల వాస్తవ్యులు శ్రీ కంకనాల శ్రీనువాసులు గారు శ్రీమతి సౌజన్య గారి దంపతుల కుమారుడు వెంకట తన్మయ్ పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు మంచి భోజనం అందివాలన్న ఉద్దేశంతోటి ఈరోజు శ్రీనివాసులు గారు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది ఈ భోజనాన్ని భద్రపరిచి ఈరోజు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో తిరుగుతున్న నిరుపేదలకు భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్టెమి గుండెకి భరోసా కార్యక్రమం పై అవగాహన..



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం "స్టెమి గుండెకు భరోసా" కార్యక్రమం పై వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ షేక్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వారిలో గుండె దడ ,ఎడమ చేయి జాలు, చాతి నొప్పి, కళ్ళు తిరగటం, ఎక్కువగా చెమటలు పట్టడం లక్షణాలు కనిపిస్తాయన్నారు.ఈ లక్షణాలు వచ్చిన వెంటనే నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఉన్న రోగులను తీసుకువస్తే ప్రాథమిక చికిత్స చేసేందుకు వైద్యశాలలో సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. గుండె జబ్బు ప్రాథమిక చికిత్స నిమిత్తం రూ .40 వేలు విలువగల ఇంజక్షన్ ఉచితంగా అందించి రోగి ప్రాణాలు కాపాడుతుందని పేర్కొన్నారు. గుండె జబ్బు లక్షణాలు వివరించటం తో పాటు హఠాత్తుగా వస్తే తీసుకోవలసిన చర్యలు క్లుప్తంగా వివరించారు. గుండె జబ్బును ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఫిరోజ్ ఖాన్ సూచించారు. స్టెమి గుండెకి భరోసా కార్యక్రమం విధివిధానాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రియదర్శిని , రేహ్మత, హుస్సేన్, రేష్మ ,హరికృష్ణ, శ్రీకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ %-% బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుమతి సహగల్‌తో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో దేశంలోని మొత్తం అకడమిక్ ఇనిస్టిట్యూట్‌లలో "గ్రీన్ యోధ" మీద అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మొట్టమొదటి యూనివర్సిటీ తమదేనని పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందం వలన ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ తమ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌తో పాటు ఆటోమేషన్ సెంటర్, స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా ష్నైడర్ ఎలక్ట్రిక్ మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీలు సంయుక్తంగా కలిసి 2030 నాటికి 2005 ప్రామాణిక స్థాయి కంటే 33%-%35% ఉద్గారాలను తగ్గించే విధంగా లక్ష్యాలను నియమించుకున్నామన్నారు. అదే విధంగా ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ ఉద్యోగులకు తమ యూనివర్సిటీలో ఎంటెక్, ఎంబీఏ ( రీసెర్చ్) ప్రోగ్రామ్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను అందజేస్తామని తెలియజేసారు. ముఖ్యంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరిచే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు %-% ప్లేస్‌మెంట్ అవకాశాలు లభిస్తాయన్నారు. ష్నైడర్ ఎలెక్ట్రిక్‌లో విద్యార్థులకు ఆన్%-%జాబ్ ట్రైనింగ్ ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు స్పెషలైజ్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయన్నారు. సస్టైనబుల్ ఎనర్జీ, ఆటోమేషన్, ఐఓటీ %-% పవర్ మేనేజ్మెంట్ వంటి టెక్నాలజీలపై నిపుణులచే శిక్షణ అందిస్తామన్నారు. పరిశ్రమ %-% అకడమియా కలిసికట్టుగా రీసెర్చ్ ప్రాజెక్టులు చేపట్టే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు ష్నైడర్ ఎలెక్ట్రిక్ సపోర్ట్‌తో ప్రాక్టికల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ చేయగలుగుతారని వెల్లడించారు. యూనివర్సిటీలో ష్నైడర్ ఎలెక్ట్రిక్ సపోర్ట్‌తో ల్యాబ్‌లు ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉందన్నారు. విద్యార్థులకు స్టార్టప్ %-% ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటులో సహాయపడే అవకాశం ఉందని వెల్లడించారు. అధ్యాపకులకు పరిశ్రమకు సంబంధించిన నూతన ట్రెండ్స్ %-% టెక్నాలజీపై శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. అకడమిక్ కరికులం పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అప్‌డేట్ చేసుకోవచ్చునని తెలియజేసారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు స్మార్ట్ గ్రిడ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, ఆటోమేషన్ వంటి టెక్నాలజీలలో నైపుణ్యం పెంపొందించుకుని ఉద్యోగావకాశాలు మెరుగుపర్చుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుమతి సహగల్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్లు పవన్ అన్నవరం, చైతన్య వీఎన్ఎస్, జనరల్ మేనేజర్ రమేష్ ధావల, డెప్యూటీ జనరల్ మేనేజర్ జీ.కరుణ, మేనేజర్ ఎం.మనీందర్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నార

# బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, ప్రెస్ నోట్, తేది:11.02.2025

**బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాల లను తనిఖీ చేసిన జిల్లా పోలీస్ అధికారులుఅసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమునిబంధనలను అతిక్రమించిన నిర్వాహకుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాముజిల్లా ఎస్పీ తుషార్ దూడి**



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ దూడి బాపట్ల జిల్లా పరిధిలోని రిసార్ట్స్,లాడ్జీలు, హెూటల్స్, దాబాల నిర్వాహకులను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో గత రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు. వాటిలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్ లను గత రాత్రి జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. రికార్డులను పరిశీలించి, ఇతర ప్రాంతాల నుండి వచ్చి బస చేస్తున్న వారి సమాచారం తెలుసుకోవడం జరిగిందన్నారు. వారిలో గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైన ఉన్నారనే సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. హెూటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్స్ లలో బస చెయ్యడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వారి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ పని మీద వచ్చారు, ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను క్షుణ్ణంగా రికార్డులలో పొందు పరచాలన్నారు. ఎవరైనా వివరాలను వెల్లడించడానికి నిరాకరిస్తే వెంటనే స్థానికి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వచ్చి పోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్న అట్టి వారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యాజమాన్యం పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అసాంఘిక కార్యాలపాలను, నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో తరచు సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరురుతున్నా, జరిగే అవకాశం వున్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# వేలేరుపాడు లో రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ విజయవంతం

**1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి అని గిరిజన సంఘాల డిమాండ్**

**రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి గిరిజనసంఘాలు**




వేలేరుపాడు ఫిబ్రవరి 11వేలేరుపాడు (జనం రిపోర్టర్ ): వేలేరుపాడు మండలం లో 1/70 పరిరక్షణకు రాష్ట్ర అఖిలపక్ష ప్రజా సంఘాల పిలుపులో భాగంగా బంద్ గ్రామస్థాయిలో మరియు మండల వ్యాప్తంగా సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘాలు మరియు అఖిల పక్షం ఆధ్వర్యంలో వేలేరుపాడు మండల కేంద్రం నుండి మేడేపల్లి వరకు బైక్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సభా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్ అధ్యక్షత వహించారు, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు, ఆదివాసి మహాసభ మండల అధ్యక్షులు మొటుకు రాంబాబు, జీఎస్పీ మండల అధ్యక్షులు బంధం ప్రసాద్ లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్నా ఆదివాసిల భూములు ఇప్పటికే అన్యాక్రాంతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రభుత్వ అధికారుల అసమర్ధతతో నేడు అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని విమర్శించారు,ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే భవిష్యత్ లో ఆదివాసీలకు రక్షణ, మనుగడ కష్ట తరంగా మారే అవకాశం ఉందని,ఆదివాసుల చట్టాలను నిర్వీర్యం చేసే దానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆదివాసి సమాజం భావిస్తుందని అన్నారు. దానికి కొనసాగింపుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గిరిజనేతారుల కూడ గిరిజన సంక్షేమ సంఘాలు పెట్టాలని వారికి సూచించడం చూస్తుంటే, ఆదివాసీలకు అండగా ఉండాల్సిన వారే ఈ రకమైనటువంటి వ్యాఖ్యలు చేయటం విడ్డూరంగా ఉందని ఏద్దేవా చేశారు. ఆదివాసి చట్టాలు జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బంద్ కు సహకరించిన వ్యాపార వాణిజ్య, సంస్థలకు, స్కూల్స్ కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేసి సహకరించినందుకు




అఖిలపక్ష ప్రజాసంఘాల తరఫున ధన్యవాదాలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ, పార్టీలు పాల్గొని మద్దతు తెలిపాయి. సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, సిపిఎం మండల నాయకులు కారం వెంకటరావు, రామవరం సర్పంచి, పిట్టా ప్రసాద్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు, పూసం రాంబాబు, కరటం ప్రకాష్, గిరిజన సమైక్య నాయకులు కట్టం వెంకటేష్, కంగల గంగరాజు, జీఎస్పీ నాయకులు మిరియాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మొరుసు సంజీవ రెడ్డి,కి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎడ్యుకేషనల్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డు



(జనం రిపోర్టర్ ): నార్పల లోని సరస్వతీ విద్యా మందిరం కరస్పాండెంట్ మరియు ధర్మవరం లోని జీవానంద పాఠశాల డైరెక్టర్ అయిన శ్రీ మొరుసు సంజీవ రెడ్డికి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎడ్యుకేషనల్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డు-2025 దక్కింది. ఈ ప్రతిష్టాత్మక గౌరవం గ్రామీణ విద్యను ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడంలో ఆయన చేసిన విశిష్ట సేవలకు సహకారానికి, అలాగే ఇతరులపై ఆయన స్ఫూర్తిదాయకమైన ప్రభావానికి నిదర్శనం.

# విద్యార్థులు పరిశుభ్రతను పాటించండి



ఏ ఎన్ ఎం రుక్మిణి వేటపాలెం ఫిబ్రవరి 11 ( జనం రిపోటర్ ) విద్యార్థులు పరిశుభ్రతను పాటించండి అని ఏ ఎన్ ఎం రుక్మిణి అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కొత్తపేట సచివాలయం పరిధిలో ఉన్న పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్ర వేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం రుక్మిణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోజూ ఆహారం తీసుకునే సమయంలో,



బాత్రూమ్ ను ఉపయోగించినప్పుడు గోరువెచ్చని నీరు, సబ్బుతో చేతులను పరిశుభ్రం చేసుకోవాలని, వేలుగోళ్లను ఎప్పటికప్పుడు పెరగకుండా కత్తిరించుకోవాలని, రోజుకు రెండుసార్లు స్నానం చేసి పరిశుభ్రమైన దుస్తులు ధరించాలని తెలియజేశారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించకపోవడం వలన శరీరంలోకి నులి పురుగులు చేరి, ముఖ్యంగా రాత్రి సమయంలో, మలద్వారం చుట్టూ దురద, నిద్ర పోవడంలో ఇబ్బంది, కడుపు నొప్పి మొదలైన సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్ అనుపమ, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన - ధూళిపాళ్ళ...





పెదకాకాని(జనం రిపోర్టర్ ):అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు సంగం డెయిరి చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారులబ్ధిదారుని వివరాలు...లి పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన గుత్తికంటి రామయ్య గారికి రూ.66,311/-లి పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కన్నబోయిన బ్రహ్మం గారికి రూ.26,500/-లి పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన శ్రీ రామ లక్ష్మి గారికి రూ.35,000/- మరియి గుమ్మా శ్రీనివాసరావు గారికి 31,228/-చెక్కులనునరేంద్ర కుమార్‌లి గారు అందజేశారుఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ గారిని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఏఎన్నార్ స్కూల్ విద్యార్థులు





సింగనమల(జనం రిపోర్టర్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలను విజయవాడ నగరంలోని మన కళ్యాణ వేదికలో నిర్వహించడం జరిగింది.విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలను విశ్వం ఎడ్యుటెక్ సంస్థ సీఈఓ హరిచరణ్, రాయలసీమ జోనల్ మేనేజర్ శివాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అబాకస్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 975 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలియజేశారు. ఈ అబాకస్ పోటీలలో ఏఎన్ఆర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు .అబాకస్ సీనియర్ విజువలైజేషన్ విభాగంలో 5వ తరగతి విద్యార్థి బి.రవి వరుణ్ యాదవ్ కన్సలేషన్ ప్రైజ్ సాధించగా,స్టార్ జూనియర్స్ విభాగంలో రెండవ తరగతి విద్యార్థిని బి. భాగ్యోదయ స్టార్ ఛాంపియన్ షఫ్ ప్రైజ్ సాధించినట్లు ఏఎన్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ వై.ఆంజనేయ రెడ్డి తెలియజేశారు. బహుమతులు సాధించిన విద్యార్థులను వారి తల్లి,దండ్రులు మరియు ఏఎన్ఆర్ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పప్పూరు ప్రభుత్వహాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీ లకు పౌష్టికహారం



నార్పల(జనం రిపోర్టర్ ):ఇవ్వడం జరిగింది మానవసేవే మాధవసేవనవమాసాలు గర్భంలోని బిడ్డను మోసి పురిటినొప్పులను భరించి బిడ్డకు జన్మను ఇచ్చే తల్లులకు సహాయపడటం అనేది రెండు ప్రాణాలకు ఊపిరి పోయటం ఇది సేవలలో అత్యుత్తమైన సేవ గర్భిణీలకు పౌష్టికహారం చాలా అవసరం పుట్ట బోయే బిడ్డలు పౌష్టికహర లోపం లేకుండా పండంటి బిడ్డకు జన్మనిచ్చినపుడే భవిష్యత్తు తరాలు ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగిస్తాయిముఖ్యంగా ఈ సేవ చాలా బాగా జరుగుతుంది అంటే హాస్పిటల్ సిబ్బందికి ధన్యవాదములుఅలాగే మీ అందరి ఆశీస్సులు ఇంకా ఈ సేవ ఎటువంటి ఆటంకలు లేకుండా జరగాలి అని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాముముఖ్యం గా మీ ఆశీస్సులు కావాలి (ఫ్రెండ్స్ చెన్నకేశవఓల్డ్ఏజ్ హెూమ్స్రవంతిశేఖర్ రెడ్డి

## రాజావళి ఉర్సు ఉత్సవాల గోడపత్రికలను విడుదల చేసిన నాగరాజు గౌడ్



అమరచింత (వనపర్తి ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో వెలసిన హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా ఉత్సవాలను జయప్రదం చేయాలని ముస్లిం కమిటీ అధ్యక్షులు అయుబుఖాన్ కోరారు.ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు జరిగే హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414 వ ఉర్సు ఉత్సవాల గోడ పత్రికలను రాష్ట్ర కాంగ్రెస్ కల్లు విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ దర్గా కమిటీ సభ్యుల తో కలిసి విడుదల చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 వ తేదీ శుక్రవారం రాత్రి వేండి దర్గా తో గందోత్సవం, 15 వ తేదీ శనివారం ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు, హైదరాబాద్ వారిచే కవ్వాలి , 16 తేది ఆదివారం భారత్ ఫాతిహా, షాద్ నగర్ వాస్తవ్యులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున కులమతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా రాజా వలి దర్గా ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, సాక్షి రఫీ, రఫీయోద్దీన్, అబ్దుల్, కాసిం, మోహిన్, ఖదీర్, తౌఫిక్, షేక్ పాషా, అశ్వక్, అక్షర టెక్నో స్కూల్ నాగేష్, పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, సింగంపేట్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా :- బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 23 వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును బాపట్ల కమిషనర్ సిబ్బందితో కలిసి ఈ రోజు ఉదయం పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా ఈనెల ఫిబ్రవరి మాసమునకు సంబంధించి అంశమైన తడి చెత్త,పొడిచెత్త మరియు హానికర వ్యర్థాలను వేరు చేయడం తదితర అంశాలను ప్రభుత్వం ఈ మాస కార్యక్రమాలుగా రూపొందించింది. ప్రజలు ప్రతిరోజు కూడాను పారిశుద్ధ్య కార్మికులకు అందించే చెత్తను తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తదుపరి మాత్రమే అందించాలని కాలనీ ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. .ఈ మూడింటిని అందించే దానికి సౌలభ్యంగా పురపాలక సంఘం నుండి ఆయన బిన్స్ ను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ద్వారా ఆదర్శ వార్డుగా వివేకానంద కాలనీ ను ఎంపిక చేశామన్నారు.అనంతరం అక్కడ వున్న ప్రజలతో మాట్లాడుతూ హెూమ్ కంపోస్ట్ విధానం ఇతర పారిశుద్ధ్య అంశాలను గూర్చి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేక కార్యక్రమం నందు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ.జి.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్.కరుణ,డి.శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ మెప్మాసి.ఎం.ఎం నర్రా సుబ్రహ్మణ్యం వివేకానంద కాలనీ సొసైటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 378వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (జనం రిపోర్టర్) యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరయోగుల కీ.శే అశోక్ - ఆండలు దంపతుల కుమారుడు - కోడలు వరయోగుల అరుణ్ - చందన పెళ్లిరోజు సందర్భంగా వరయోగుల అరుణ్ - చందన దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 378వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అయ్యన్నపాత్రుడు స్పీకర్ పదవి నుండి తొలగించాలి:- ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్





ఎటపాక (జనం రిపోర్టర్ ):ఎటపాక :- 1/70 చట్ట సవరణ చేయాలని వ్యాఖ్యలు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడను ఆ పదవి నుండి తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాకా అర్జున్ డిమాండ్ చేశారు. మండల కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలు , దుకాణాలు బంద్ సందర్భంగా మూతపడ్డాయి. మన్యం బంద్ లో ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ సంఘాలు, సిపిఎం బంద్ లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కాకా అర్జున్ దొర మాట్లాడుతూ 1/70 చట్ట సవరణ చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఆదివాసీ హక్కులకు భంగం కలిగించేలా ఉన్నాయని, వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఆదివాసీలపై, వారి చట్టాలపై గౌరవం ఉంటే ప్రభుత్వం వెంటనే స్పందించి



స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని స్పీకర్ పదవి నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఇరపా అజయ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ, ఇరపా సత్యం, బుద్ధుల భద్రయ్య, సోందే రామారావు, సవలం రాము, పొడియం రత్తమ్మ, సీఐటీయూ నాయకులు తోట శ్రీను, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు నక్కా సూరిబాబు, పూనెం వెంకట్రావు, భీష్మ, సీసం సురేష్, సీసం కొండ, ఆసు ప్రసాద్, కాకా వీరయ్య, సోయంపెదబాబు, వెంకటేష్, యువజన సంఘం నాయకులు నూతలపాటి సుధాకర్, తాటి అశోక్, పసుపులేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన సంఘాలు చేపట్టిన మొదటి రోజు బంద్ ప్రశాంతం



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ): ఇటీవల ఓ కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గిరిజన చట్టాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో 11,12 తేదీల్లో రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘాలు బంద్ పిలుపు మేరకు మంగళవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘాలు చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది ఈ బంద్ దృశ్యా మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఎన్ సన్యాసినాయుడు పటిష్ట బందోబస్తు పోలీసు పహారా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యకలాపాలకు ఆటంకం కలగించవద్దని సంఘం నాయకులకు విజ్ఞప్తి చేశారు మండలంలో స్వచ్ఛందంగా దుకాణాలు మూతపడ్డాయి బంద్ ప్రభావంతో ప్రయాణికులు కొంతమీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆదివాసీ గిరిజన సంఘాలు నాయకులు గిరిజన యువకులు ర్యాలీ చేపట్టారు అల్లూరి జంక్షన్ వద్ద అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు పట్ల నిరసన వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు,ప్రజా సంఘాల నాయకులైన వంతు బాలకృష్ణ,అచ్చారావు,పి రామరాజు,వి అప్పారావు తదితరులు మాట్లాడుతూ 1/70 యాక్ట్ పై అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు బాధ్యతాయుతమైన పదవిలో ఉండి గిరిజన చట్టాల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు గిరిజన హక్కులు,చట్టాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు గిరిజన చట్టాలు పటిష్టాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రతినిధులు,గిరిజన యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించాలి.



నరసాపురం ,ఫిబ్రవరి11 జనం రిపోర్టర్:ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహా దారుడు షరీఫ్ , పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు ,టీడీపీ నరసాపురం ఇన్చార్జ్ పొత్తూరి రామరాజులు కోరారు. మంగళవారం నరసాపురం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయల్లో, కళాశాలల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల తొలిప్రాధాన్యతా ఓటు రాజశేఖర్ కు వేయాలని కోరారు. కూటమి పాలనలో రాష్ట్రంలో రుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అబ్జర్వర్ వి . సూర్యనారాయణ రాజు, గుత్తులు సాయి,టిడిపి పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మ, సంకు భాస్కర్ నాయుడు,గుడాల సునీత, జనసేన నాయకులు పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు,నిప్పులేటి తారక రామారావు, వలవల నాని, పోలిశెట్టి నలిని, బందేల .రవీంద్ర

## బి ఆర్ ఎస్ నాయకులకు గ్రామలలో ధర్నా చేసే హక్కు లేదు



వరంగల్ (జనం రిపోర్టర్) నల్లబెల్లి మండలకేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజాసమస్యలు గాలికి వదిలేసి అక్రమంగా ఆస్తులు సంపాదించుకొని అభివృద్ధిని మరిచి రైతులను పట్టించుకోకుండా కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మాత్రమే పథకాలు అందించి నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించని చరిత్ర అకాల వర్షం వల్ల వంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా భూమిలేని టిఆర్ఎస్ నాయకులకు నష్టపరిహారం అందించిన చరిత్ర మీదిమీకుపదేండ్ల పాలనలో మీరు చేసిందేమి. అగ్గిపెట్టెంత ఇంటిలో కొడుకు కోడలు ఎ కూతురు అల్లుళ్ళు ఇంటి యజమానులుఎక్కడుంటారు. మేము కట్టిస్తాము డబుల్ బెడ్ రూం రైలు డబ్బంతా ఇల్లు అని పేదల ఇండ్లను ఉడిపికిచ్చి పందిరేపిస్తిరి కదా !

### దళితులకు సిఎం చేస్తా దళితులకు 3 ఎకరాల భూమిస్తా అంటిరి. ఇచ్చినారా

నిరుద్యోగ భృతి అంటివి ఇంటికో ఉద్యోగం అంటిరి కనీసం ఊరికో ఉద్యోగమిచ్చారా ఒక్క రేషన్ కార్డు ఇవ్వ లేని మీపాలన కాలంలో పుట్టిన పిల్లలకు రేషన్ కార్డులో నమోదు చేయలేని మీరు ధర్నా చేయడమా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న రైతురుణమాఫీ, మహిళలకు ఫ్రీబస్, 500 రూ.ఎకు గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుల గణన, బీసీ రిజర్వేషన్ ,ఆత్మీయ భరసా లాంటి పథకాలు ప్రజలకు అందుతుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రియతమా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అబద్దాపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మీరు చెప్పే బూటక మాటలను ప్రజలు విశ్వసించడం లేదు ఆ ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండలం ఉపాధ్యక్షులు మాలోత్ మోహన్, మండల కార్యదర్శి జెట్టి రామూర్తి ఇంద్ర రెడ్డి, కిసాన్ సెల్ మండలం అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి ,%బూ% సెల్ మండలం అధ్యక్షులు బౌసింగ్, నాయకులు జిల్లా మునీందర్, తేజవత్ సమయ్య నాయక్, బీసీ సెల్ మండలం వైస్ ప్రెసిడెంట్ వైనాల పవన్, రుద్రగూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీరా తిరుపతి, మాజీ సర్పంచ్ లు పోలుదసారి భద్రయ్య శంకరయ్య, జరుపుల రమేష్ పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ప్రభుత్వ కార్యాలయాల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విస్తృత స్థాయి ప్రచారం



రేపల్లె(జనం రిపోర్టర్ ):ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, సమస్యలపై పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్. లక్ష్మణరావు గారినీ గెలిపించాలని కోరుతూ..రేపల్లె పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ప్రజాసంఘాల నేతలులి....ఈనెల 27న జరుగునున్న కృష్ణా,గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు నేపథ్యంలో రేపల్లె పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఓటర్ ని కలిసి కేఎస్.లక్ష్మణరావు గారి కరపత్రం పంపిణీ చేసి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు,మేధావులు, నిరుద్యోగులు కోసం కేటాయించబడినా శాసనమండలి స్థానాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటాల నిర్వహించే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కేఎస్. లక్ష్మణరావు హిందూ కాలేజ్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ ప్రజక్షేత్రంలో 14 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా శాసనమండలిలో ఉద్యోగులు,కార్మికులు సామాన్యప్రజల సమస్యలపై గళ విప్పుతున్న లక్ష్మణరావు గారి గెలుపు ఉద్యోగులు కార్మికులు గెలుపని,ఇప్పుడు ఉన్న నూతన ఆర్థిక విధానాల నేపద్యంలో ప్రభుత్వ వ్యవస్థలు బాగుండాలంటే పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపు అవసరమని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు సిఐటియు,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల నుండి కే.ఆశీర్వాదం వై.నవీన్, జె.ధర్మరాజు బి.అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు...

## హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు జిల్లా ఎస్పీ కే .నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మర్పల్లి(జనం రిపోర్టర్ ):27.12.20214 సంవత్సరం లో మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లో నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపినారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి. తేది : 27.12.2014 నాడు ఘనపూర్ గ్రామం , మర్పల్లి మండలం కు చెందిన పట్లోల్ల సంగమ్మ భర్త మరణించినబస్వరాజ్, వృత్తి : కులీ , కులం: బలిజ నుండి ఫిర్యాదు అందినది ఏమనగా తన స్వగ్రామం ఘనపూర్ బ్రతుకుదెరువు కోసం ఇస్నాపూర్ లోనివాసం ఉంటుంది . తేదీ 27.12.2014 నాడు తన బావ పట్లోల్ల మల్లెట్టి చనిపోవడం తో పిర్యాదురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియలకు తన స్వగ్రామం ఘనపూర్ వచ్చింది. అంత్యక్రియల అనంతరం రాత్రి అందజ 0930 గంటలకు తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఇంటి ముందు మంట కాపుకుంటుండగా తన గ్రామస్తులైన పట్లోల్ల శ్రీను, మల్లేశం ఏ మల్లన్న పటేల్ , సలీం , శివయ్య పటేల్ లు గత సంవత్సరం అమృతం పటేల్ ను చంపిన విషయాన్ని మనుసులో ఉంచుకొని ఫిర్యాది ఇంటి దగ్గరకు వచ్చి పిర్యాదురాలి చిన్న కుమారుడైన పట్లోల్ల సురేష్ , వయస్సు 28 సంవత్సరములు ను ఇంట్లో నుంచి గుంజుకొని వచ్చి కత్తులతో , రాళ్ళతో దాడి చేసి కొట్టి చంపినారు అని ఫిర్యాదు రాగా అప్పటి మర్పల్లి ఎస్ఐ అరుణ్ కుమార్ కేసునమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి మోమిన్ పేట్ సిఐ ఏవి రంగా కేసును దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ %ండ% సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు నిందితులు, ఏ 1పట్లోల్ల శ్రీనివాస్ , ఏ2 మల్లేశం ఏ మల్లన్న పటేల్ , ఏ3సలీం, ఏ4 శివయ్య పటేల్ లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పీపీ లు సుధాకర్ రెడ్డి, వి. రవి కుమార్, డి.ఎస్.పి వికారాబాద్, కే శ్రీనివాస్ రెడ్డి మొదటి ఐఓలు అప్పటి మర్పల్లి ఎస్సై కే అరుణ్ కుమార్ , రెండవ ఐఓ అప్పటి మోమిన్ పేట్ సిఐ ఏవి రంగా , ప్రస్తుత ఎస్సై వి సురేష్ , ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ , అదనపు సి డి ఓ లు జి.శ్రీశైలం, బ్రీఫింగ్ ఆఫీసర్ లు బి.వీరన్న, లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి. ఎంఈఓ భాస్కర్ సింగ్ ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి





అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఆత్మకు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరాలని అమరచింత ఎంఈఓ భాస్కర్ సింగ్ ఆత్మకూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్య వర్ధన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. మంగళవారం అమరచింత మండలంలోని మస్తిపురం, ఇర్లదిన్నె పాఠశాలలో, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య ఆదేశాల మేరకు ఈ రెండు గ్రామాల్లో అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. అడ్మిషన్ డ్రైవ్ చేపట్టిన కళాశాల అధ్యాపకులు ఏ కురుమూర్తి ఇంగ్లీష్ ఆర్ బుచ్చయ్య కెమిస్ట్రీ సతీష్ కుమార్ మ్యాథ్స్. ఆత్మకూర్ గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే మీకు ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తామంటూ కళాశాల అధ్యాపకుల బృందం అడ్మిషన్ డ్రైవ్ చేపట్టింది. మస్తిపురము ఈర్లదిన్నె జెడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తమ కళాశాలలో ఎంపీసీ బైపిసి సిఇసిహెచ్ఈసి కోర్సులకు తెలుగు ఆంగ్లం మధ్యమంలో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు మరియు ఒకేషనల్ కోర్సులు ఏ ఈ టి, ఓ ఏ, సిటీ,కోర్సులకు ఆంగ్ల మధ్యమంలో విద్యాబోధన ఉన్నాయని వివరించారు. ప్రవేట్ కళాశాలలో దీటుగా ప్రభుత్వ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపక బృందం ఉందని ప్రతి ఒక్కరూ ప్రైవేట్ కళాశాలలో చేరి తల్లిదండ్రులకు ఆర్థిక భారం మోపకుండా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని సూచించారు. ఈర్లదిన్నే పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ సింగ్ మస్తిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటన్న మాట్లాడుతూ తమ పాఠశాల నుండి ప్రతి సంవత్సరము పూర్తి చేసుకున్న విద్యార్థులను ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి తమ భవిష్యత్తును బాటలను వేసుకుంటారని తెలిపారు. తాము కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు తమతో చదువుతున్న విద్యార్థులకు పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులకు పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపక బృందం ఏ కురుమూర్తి ఆర్ బుచ్చయ్య మరియు సతీష్ కుమార్ పాల్గొన్నారు.



# శివాలయం లో వాహన పూజ దగ్గర పూజారుల చేతివాటం

పెదకాకాని(జనం రిపోర్టర్ ):శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో చదలవాడ వారి చెడపురుగులు దక్షణం అర్చకం పేరుతోటి వాహనదారుల దగ్గర నిలువు దోపిడి చేస్తున్న అర్చకులు గుంటూరు జిల్లాలో పేరొందిన శ్రీ భ్రమరాంబ దేవస్థానం పెదకాకాని శివాలయం గా ఎంతో గొప్ప పేరు ఉన్నటువంటి శివాలయంలో పూజారుల చేతివాటం అంతా కాదు దర్శనాల పేరుతోటి వస్తున్న భక్తులను వాహన పూజ అన్నప్రాసనం రాహు కేతు పూజలు ఇలా ఏ ఒక్క పూజ చేయించిన ముడుపులు చెల్లించాల్సిందే 1016 డిమాండ్ చేస్తున్న పూజారులు గుడికి చెందాల్సిన చందాలు కుండీలో వేయటం కంటే పూజాల చేతవాటమే చాలా ఎక్కువగా ఉంటుంది శివుడిని దోచుకుంటున్న పూజారులు బైకు ఒక రేటు కారుకు ఒక రేటు ఆటోకు ఒక రేటు పూజా సామాగ్రి తో టికెట్స్ కొనుక్కొని కొత్త వాహనాలకు పూజ చేయించుకోవాలని వస్తే వారు పొంగలి చేయించుకున్న అన్న ప్రసానం చేయించుకున్న ఏది చేయించుకున్న దక్షిణం వారికి అందినంత ఇవాల్సిందే దక్షిణం అనటం కంటే చేతివాటం అంతా ఇంతా కాదు వచ్చిన భక్తులు జేబులు ఖాళీ అవ్వాల్సిందే తెల్ల ముఖం వేయాల్సిందే శ్రీ భ్రమరాంబ దేవస్థానానికి ఎంతో చరిత్ర ఉంది చరిత్ర















ఉన్న శివాలయంలో పూజారులుగా ఉంటున్న వారికి గవర్నమెంట్ వారు ఎక్కువ మొత్తంలో జీతాలు తీసుకుంటున్న వారికి సరిపడక ప్రజల నెత్తిన శతగోపం లాగా వారి ఆగడాలు అంతా ఇంతా కాదు ఓ పక్కన 30 మంది పైనున్నటువంటి పూజారులు పర్మనెంట్ ఉద్యోగులుగా 20 మంది కాంట్రాక్ట్ బేసిక్ మీద నలుగురు ఐదుగురు ఎన్.ఎం.ఆర్ క్రింద కొంతమంది పూజారులుగా దేవస్థానంలో అర్చకులుగా కొనసాగుతున్నారు కొందరైతే రికమండేషన్ తో వారసత్వంతో ఉంటున్నటువంటి వారు ఇంకొంతమంది ఇదేమని ప్రశ్నిస్తే రాజకీయ అండదండలు తోటి మేము ఏం చేసిన చెల్లుబాటు అవుతుంది మాకు ఎమ్మెల్యే ఉన్నాడు మమ్మల్ని ఎవరేం చేయలేరు అనే నానుడు ప్రజల్లో బాగా వినిపిస్తూనే ఉంది ఓ పక్కన కమిషనర్ ఉన్న శివాలయానికి దాన్ని అభివృద్ధి చేయడానికి దాని పేరు ప్రఖ్యాతలు కాపాడటానికి ఎంత మంది ఉద్యోగస్తులు ఉన్నా వీరి చేతివాటం కింద నామ మాత్రమే చదలవాడ వారి వంశము నుంచి వచ్చినటువంటి అర్చకులు గుడిని శాసిస్తూ శివుడి దయతో వారు శివాలయమునే శాసించేలాగా వారు ఆగడాలు అంతా ఇంతా కాదు రాజకీయ నాయకులు అండ దేవుని మీద కూడా చూపించటం ఎంత దౌర్భాగ్యమో కాకాని మండలంలో ఉన్నటువంటి ప్రజలు దేవస్థానం విలువలను కాపాడాలని ఎన్నోసార్లు చర్చించుకున్న శివాలయాన్ని ప్రతిష్టల్ని మస్కబారే విధంగా అనేకమంది పూజారులు పూజారులు

సస్పెండ్ అవుతూ మల్ల రికమండేషన్ లతో చేసుకుంటూ లక్షల కుమ్మరించి పూజారులుగా అవతారం ఎత్తుతున్నారు గర్భగుడిలో మొదలుకొని చిన్న పూజలు చేసే వరకు కొబ్బరకాయల కొట్టులు వాహనాల పార్కింగ్ ఇలా ప్రతి దాంట్లో వీళ్ళకి ముడుపులు ఇవ్వాల్సిందే ఒక పక్కన పూజారులు వేలు లక్షలలో పడగెత్తుతుంటే లక్షల దండుకుని తింటూఉంటే వాళ్ళ ఆదాయానికి అంతులేకుండా పోతుంది పబ్లిక్ గా వాళ్ళు చేస్తున్న దోపిడీ వారి తరాలకి వాళ్ల తరతరాలకి సరిపడే విధంగా శివుడినే శాసించే లాగా శివాలయంలో చేస్తున్న దోపిడీ అరాచకం ఆ శివుడే కాపాడాలి ఇంత చేస్తున్న చోద్యం చూస్తున్న ఉద్యోగస్తులు స్లీపర్ ఉద్యోగాలు కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరిని కదిలించిన ముడుపులు లేనిదే ఏ పని అవ్వదు. చిల్లర ఉంటేనే శివుడు ఆజ్ఞ లేనిదే చీమ నా కుట్టదన్నట్టు ఈ శివాలయంలో ఉన్నటువంటి అతి భయంకరమైన వ్యసనంగా మారినటువంటి ఈ దోపిడీని శివనామస్మరణ తోటి ఆ శివుడిని శాసించే స్థాయికి దోపిడి చేస్తున్నటువంటి పూజారిల ఆగడాలు అంతా ఇంతా కాదు వారికి కేటాయించిన వాహన పూజ అన్నప్రాసన ం ఏ పూజ చేయాలన్న అర్చకులు దగ్గర నుంచి చిన్నచితక అర్చకులు వరకు ముడుపులు ముట్టున్నదే అక్షింతలు కాదు కదా కనీసం ఏ పూజను కూడా సక్రమంగా చేయరు రాష్ట్ర నను మూల నుంచి వచ్చినటువంటి భక్తులు కొన్ని సందర్భాల్లో పూజారులు వారిని తిట్టటం దురుసుగా ప్రవర్తించడం ఇలాంటివి పరిపాటిగా జరుగుతూనే ఉంటాయి ఇలా ఉన్నప్పుడు ఆలయ అధికారులు సరైన మార్గంలో నడిపించాల్సింది పోయి అధికారులే అండదండలతోటి శివాలయానికి కూడా రాజకీయాన్ని పులిని రాజకీయ నాయకుల అండదండలతోటి రాజ్యమేలుతున్నటువంటి అర్చకులు ఇకనైనా దేవస్థానం దేవస్థానం యొక్క విలువలు మరియు ముఖ్యంగా శివునికి

చెందాల్సిన కానుకలు మంది పాలు కాకుండా పూజల రూపంలో దోపిడీ దోపిడీ కాకుండా అలాంటి ఆగడాలకు అడ్డుకట్టవేయాలని భక్తుల మనోభావాలను కాపాడాలని భక్తులను పీల్చి పిప్పి చేస్తున్నటువంటి పూజారులను ఒక కంట కనిపెట్టుకుంటూ నిజాయితీ గలిగినటువంటి శివన్నామస్మరణలో పూజారులుగా కొనసాగుతున్నటువంటి వారిని గౌరవప్రదమైన స్థానాలు కల్పించి వచ్చే భక్తులకు అసౌకర్యం కలిగించకుండా వారిని దోచుకోకుండా మంచి పూజారులను వివిధ పూజల దగ్గర ఉండే విధంగా దోపిడీ గురవుతున్నటువంటి శివునికి చెందాల్సినటువంటి కానుకలు వీరి వ్యక్తిగత అవసరాలకు భక్తుల దగ్గర వసూళ్ల పర్వం ఆపే ప్రయత్నం చేయాలని కమిషనర్ మరియు అధికారులు అయినటువంటి వారు ఆలయం అభివృద్ధికే మరియు భక్తులకు వారధిగా ఉండి దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి అండగా ఉండాలని అంతే కాకుండా ప్రజలు మరియు భక్తులు నిలువు దోపిడిని అరికట్టాలని శివాలయం అధికారులు ఎప్పుడు పర్యవేక్షణలో భక్తులు గమనిస్తూ వారి జేబులు ఖాళీ కాకుండా ఇక్కడకు వస్తే ఒక్కో దానికి ఒక రేటు అనే ఆలోచన వారికి కలిగించకుండా శివాలయంలో ప్రశాంతమైన వాతావరణ దర్శనాలు చేసుకునే విధంగా భక్తులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని చేతివాటం చేస్తున్నటువంటి పూజాలను తక్షణం విధుల నుంచి తొలగించి వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించి వారి విశ్వాసాన్ని














శివాలయాన్ని శివాలయ ప్రతిష్టను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రస్తుతము శివాలయంలో రాజకీయ కబంధహస్తాల నుండి విముక్తి కలిగించే విధంగా రాజకీయాలకు తావు లేకుండా వారు ఎంతటి వారినైనా తప్పు చేసిన వారిని లంచం రూపంలో భక్షిస్తున్న భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నటువంటి వారినీ క్షమించకుండా వారిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని శివాలయం భక్తులు పెద్ద ఎత్తున దర్శనాలు చేసుకునే విధంగా పూజలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని పెద్దకాకాని ప్రజలు కోరుకుంటున్నారు

## అమరచింతలో పండిట్ దీన్ దయాల్ వర్ధంతి



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని స్థానిక బిజెపి జండా కట్ట వద్ద బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం పండిత్ దీన్ దయాల్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి సీనియర్ నాయకులు నరాల నారాయణ మరాటి అశోక్ కుమార్ ఎం రాజు జామ భాస్కర్ పూలమాలవేసి నివాళులర్పించారు. కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు సిద్దురాములు క్యామ భారత్ గొల్ల శ్రీనివాస్ యాదవ్ బూత్ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి చాకలి రవి తెలుగు వంశీ మరాఠి వెంకటేష్ మహంకాళి ప్రశాంత్ కటిక రాజు విజయ్ యాదవ్ రిక్షా వెంకటేష్ వంగూరు మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది పై రైతులకు అవగాహన.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని నండూరు ,పెదపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌలు రైతులందరూ సి సి ఆర్ సి కార్డులు సహాయంతో పంట రుణం జే ఎల్ జి ల ద్వారా తీసుకునే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య తెలిపారు.అసలు భూమి లేని రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన కౌలుదారు పత్రాలు తో ఒక గ్రూపుగా ఏర్పడి వచ్చినట్లయితే వారికి పంట రుణసౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. రుణం కోరు రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసినదిగా ఆయన సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మొక్కజొన్న,మినుము, పెసర పంటలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. రైతులు మినుము, పెసరకు నీరు పెట్టవలసి వచ్చిన తేలిక తడి ఇవ్వాలని తెలియజేయడమైనది.పూత పిందె పెరగడానికి అవసరమైన ఫార్ములేషన్ నెంబర్ 4 ను 400 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలియజేయడమైనది. అలాగే నీటి ఎద్దడి తట్టుకోవడానికి అవసరమైన పొటాషియం నైట్రేట్ ఒక కిలో ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో పిచికారి చేయాలి.అలాగే మొక్కజొన్న పంట కూడా దాసరి వెన్ను బయటకు వచ్చే టైం (కీలక దశ) అలాగే పీసు ఏర్పడే టైం (కీలక దశ)కనుక నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని తెలియజేయడమైనది.భూ యజమానిగా ఉన్న ప్రతి ఒక్క రైతు రైతు విశిష్ట సంఖ్యను పొందాలని, అందుకోసం రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలియజేయడమైనది. ఇందుకు కావలసిన పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార కి అనుసంధానమైన ఫోన్ నెంబర్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలియజేయడమైనది.

## రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి,నరేంద్ర వర్మ రాజు





బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల ఏమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈ రోజు బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం 32వ వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,మందపాటి ఆంధ్రేయ,బిజెపి బాల నారాయణ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు, తదితరులు పాల్గొన్నారు.

## రాజావళి ఉర్సు ఉత్సవాల గోడపత్రికల విడుదల



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు జరిగే హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414 వ ఉర్సు ఉత్సవాల గోడపత్రికల ను రాష్ట్ర కాంగ్రెస్ కల్లు విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ దర్గా కమిటీ సభ్యుల తో కలిసి అమరచింతలోని ఆయన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కేశవ్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ తన స్వగ్రామమైన అమరచింతలో సహిత్య రాజావలి దర్గాకు ఎంతో మహిమ ఉందని అన్నారు. ఈ దర్గా ఉత్సవాల్లో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. దర్గా ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతారని తెలిపారు. ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం కమిటీ అధ్యక్షులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ 14 వ తేదీ శుక్రవారం రాత్రి వేంఢి దర్గా తో గంధోత్సవం, 15 వ తేదీ శనివారం ఉర్సు ఉత్సవాలు, చాదర్ ఊరేగింపు, హైదరాబాద్ వారిచే కవ్వాలి , 16 తేది ఆదివారం భారత్ ఫాతిహా, షాద్ నగర్ వాస్తవ్యులు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవాలకు కులమతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా రాజా వలి దర్గా ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, సాక్షి రఫీ, రఫీయోద్దీన్, అబ్దుల్, కాసిం, మోహిన్, ఖదీర్, తౌఫిక్, షేక్ పాషా, అశ్వక్, అక్షర టెక్నో స్కూల్ నాగేష్, పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, సింగంపేట్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ రంగరాజన్ పై దాడి దురదృష్టకరం: జడ్పీ చైర్ పర్సన్ శ్రీ పట్నం సునీత మహేందర్ రెడ్డి మరియు చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మొయినాబాద్ ఫిబ్రవరి 11 (జనం రిపోర్టర్)మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన జడ్పీ చైర్ పర్సన్ శ్రీ పట్నం సునీత మహేందర్ రెడ్డి తో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఇది అత్యంత దుర్మార్గమైన చర్య..



దాడి చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు కఠినంగా శిక్ష పడేలా చూస్తాం... హిందు ధర్మ పరిరక్షణ కోసం పాటుపడే వ్యక్తి రంగరాజన్ అని అన్నారు.. రాముని పేరుతో ఇలాంటి దాడులు చేయడాన్ని ఖండించారు....మరియు వీరితో పాటుగా పాల్గొన్న ఆయా గ్రామ మాజీ సర్పంచ్ భద్రప్ప , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు కేబుల్ రాజు , షాబాద్ మండల దామర్ల పల్లీ గ్రామ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , సీనియర్ నాయకులు శుభాష్ , తదితర ఆలయ అర్చకులు, పండితులు నిర్వాహకులు పరిసర గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు......



## వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగ చెర్ల గ్రామ రైతులతో సంప్రదింపుల కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : కొడంగల్ ఫిబ్రవరి 11( జనం రిపోర్టర్)తేదీ 13-02-2025 నాడు సమీకృత కలెక్టర్ కార్యాలయము సమావేశం హాలు నందు మధ్యాహ్నం 1.30 గంటలకు లగచెర్ల గ్రామ శివారు లో గల సర్వే నెంబర్ 102,117,120, 121,అసైండుభూమి సర్వే నెంబర్ల రైతులతో భూమి ఎకరాకు పరిహారం నిర్ణయించడం కొరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు...

## పదోన్నతి పాటు బాధ్యతను కూడా పెరుగుతాయి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,



వరంగల్ (జనం రిపోర్టర్) పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ సిపి పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ.ఎస్.ఐ లుగా విధులు నిర్వహిస్తూ ఎస్.ఐలు పదోన్నతి పొందిన సంపత్, యాదగిరి, విజయ్ కుమార్ లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్బంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైనంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## రహదారి నిర్మాణంలో నాణ్యత పరిమాణాలు పాటించడం లేదు



మొగల్తూరు ఫిబ్రవరి 11జనం రిపోర్టర్ : మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ మెట్రేవు నుండి మోళ్ళపర్రు బీచ్ వరకు రూ 8 కోట్లు నిధులతో నిర్మిస్తున్న రహదారి నిర్మాణంలో నాణ్యతా పరిమాణాల పాటించడం లేదని కేపీ పాలెం నార్త్ గ్రామస్తులు ఆరోపించారు. నాణ్యత లేకుండా రహదారి నిర్మాణం చేపట్టారని అదేవిధంగా రోడ్డు కు ఇరువైపుల వేసిన బెర్మ్ లు నిబంధనల ప్రకారం గ్రావెల్ తో వేయవలసి ఉండగా కాంట్రాక్టర్ ఇసుక లాంటి గ్రావెల్ తో వేయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్య పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై ఆర్ అండ్ బి శాఖ అధికారులకు పలు సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ సమస్య పై ఆర్ అండ్ బి డి ఈ కిరణ్ ను వివరణ కోరగా బెర్మ్ లు ప్రస్తుతం వేస్తున్నారని వాటరింగ్ చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఉందని తెలిపారు. బర్మ్ లకు వాటరింగ్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం ఘనంగా నిర్వహిణ....





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 11. హైదరాబాద్ తెలంగాణ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అమెరికాకు చెందిన సెనేటర్లు కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు. అమెరికా ప్రతినిధులు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య సంబంధాలు, ఐటీ రంగ అభివృద్ధి, విద్య, ఇతర మౌలిక సదుపాయాలపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చించారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ని వీరు ప్రత్యేకంగా కలసి వివిధ అంశాలపై సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను వివరించి, అమెరికా సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు, విద్య,



ఆరోగ్య రంగాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఇందులో అంతర్జాతీయ సహకారం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం తెలంగాణ,అమెరికా సంబంధాలను మరింత బలపరిచే దిశగా ఉపయోగపడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రముఖ వ్యక్తులు హాజరయ్యారు.

## ఈ కుష్టు వ్యాధి శాపము, పాపము ద్వారా రాదు....డాక్టర్ సరళ...




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 11. ఫెర్టిలైజర్ సిటీ, పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ లోని యు పి హెచ్ సి లక్ష్మీపురం,చైతన్య హై స్కూల్ ఆర్ ఎఫ్ సి ఎల్ పాఠశాల లో కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం జరిగింది.జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా డాక్టర్ సరళ ఆధ్వర్యంలో, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రమేష్ సమక్షంలో విద్యార్థులకు వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగినది. మహాత్మా గాంధీ వర్ధంతి రోజైనా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు పక్షోత్సవాలు ఏర్పరుచుకోవడం జరుగుతుంది ప్రజల్లో, విద్యార్థులలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించడం జరుగుతుంది. కుష్టు వ్యాధి అనేది సామాన్యమైన అంటువ్యాధి ఇది బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుంది. ఈ వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి, ఈ వ్యాధిని త్వరగా గుర్తించినట్లైతే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు,ఈ వ్యాధి యొక్క లక్షణాలు చర్మం పైన స్పర్శ లేనటువంటి రాగి రంగులో, లేదా గోధుమ రంగులో పాలిపోయిన,మొద్దు బారిన మచ్చలు ఉన్నట్లయితే అనుమానించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చూపించుకోగలరని, ఈ వ్యాధిపై విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగినది, ఈ వ్యాధి శాపము పాపము ద్వారా రాదు, వంశ పారంపర్యంగా రాదు 2027 నాటికి కుష్టు వ్యాధి రహిత భారత దేశంగా ఏర్పరచడం కోసం ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు డాక్టర్ సరళి,సీవో పారిజాతం, హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఎం పి హెచ్ ఎ ఫిమేల్ ప్రభ ,విమల, ఆశాలు విద్యార్థులు పాల్గొని ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

## మసీదుల వద్ద శానిటేషన్ చేయించండి.



**పొన్నూరు(జనం రిపోర్టర్ ):ఈనెల 13వ తేదీ గురువారం ముస్లింల షబ్బే బర్తత పెద్దల పండగ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదులు, ముస్లింల దహెరా పరిసరాలన్నీ శుభ్రపరిచి శానిటేషన్ చేయించాలని ముస్లిం సోదరులు అందరూ నమాజు చదువుకోవడానికి అనుకూలంగా ఉంచవలసిందిగా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు గురువారం ఆయన కార్యాలయంలో పొన్నూరుతెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ,ముస్లిం మత పెద్దలు వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పెద్దల కోరిక మేరకు శానిటేషన్ చేయిస్తారని హామీ ఇచ్చారు.**

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూఢపాటి శ్రీనివాసరావుకు పితృ వియోగం



రేపల్లె (జనం రిపోర్టర్ ):రాష్ట్ర టిడిపి కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు కు మంగళవారం పితృవియోగం జరిగింది. గురువారం ఉదయం గూడపాటి వెంకటేశ్వరరావు 80 మృతి చెందారు. వెంకటేశ్వరరావు మృతిచెందడంతో పలువురు దిగ్భ్రాంతిని అర్థం చేశారు. గూడపాటి వెంకటేశ్వరరావు మృతి చెందడంతో పలువురు టిడిపి నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. రేపల్లె నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వర మృతదేహాన్ని సందర్శించి వారి తనయుడు గూడపాటి శ్రీనివాసరావుకు సానుభూతిని తెలియజేశారు అనగానే శివప్రసాద్ పంతాని మురళీధర్ రావు సాయికుమార్ . బొమ్మిడి రామకృష్ణ ఎన్ సుబ్బయ్య కుమారస్వామి వెంకట యాదవ్ కొలసాని రాము జీవి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి కి పెట్టుబడులు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన అమెరికా కాంగ్రెస్ సభ్యులు సేనేటర్స్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 11. గోదావరిఖని తెలంగాణా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే అమెరికా వంటి దేశాలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆద్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అమెరికా కు చెందిన



కాంగ్రెస్ సభ్యులు, సెనేటర్లు కలిశారు.రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలు, ఐటి రంగాన్ని మరింత అభివృద్ధి, వాణిజ్య సంబందాలు, విద్యా, వైద్య, మౌళిక వసతుల పై చర్చించారు.అమెరికా తెలంగాణ లో పెట్టుబడులు పెట్టుతే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి అమెరికా కాంగ్రెస్ సభ్యులకు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికల, పై అమెరికా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణా అభివృద్ధి కి తమవంతు సహాయసహకారాలు అందిస్తామని, అమెరికా ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అమెరికా కాంగ్రెస్ సభ్యులు,సెన్ టర్లు,తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలి

### డి.చిన్నప్పయాదవ్



సింగనమల(జనం రిపోర్టర్ ):సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులుఏపీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలుప్రభుత్వము ద్వారా మంజూరు చేయాలని సిపిఐజిల్లాకార్యవర్గసభ్యులు డి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో సింగనమల మండలం కల్లుమడి



,తరిమెల గ్రామాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,నివేశన స్థలాలు లేని పక్కా గృహాలు రాని లబ్ధిదారులు తో మాట్లాడి వారి అప్లికేషన్ లు వ్రాయడం జరిగినది గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటినిర్మాణినికి ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక,గత ప్రభుత్వం ఇచ్చిన ఒకసెంటు, ఒకటిన్నర సెంటు స్థలాలు గృహాలు చాలక ఊరికి దూరంగా కాపురాలు ఉండడానికి అనువుగాని చోట స్థలాలు ఇవ్వడం వలన చాలామంది లబ్ధిదారులు ఆ ప్రాంతంలో ఉండడాన్ని ఇష్టపడక ఆ ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో కంపచెట్లపడి అద్వానంగా తయారైనది అందుకోసం ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి ఐదు లక్షలు, కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.పాల్గోన్నవారు,రైతుసంఘము నీయోజకవర్గ అధ్యక్షులుమధుయాదవ్ ,రామసుబ్బారెడ్డి, సుంకన్న,సురేష్ ,నాగరాజు,నల్లప్ప,అదెమ్మ,నల్లమ్మ,నాగవేణి,చికెన్ బాషా,మసూద్ వలి,వేంకటేశ్ రెడ్డి,మాబాషా, తదితరులుపాల్గోనడమైనది.

